

యాదగిరిగుట్టలో క్రీడాకారులకు జెర్సీలను అందిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

# క్రీడాకారులకు జెర్సీ పంపిణీ

యాదగిరిగుట్ట, జనవరి 11 : యాదగిరిగుట్టకు చెందిన క్రీడాకారులు ఈ నెల 14న సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్య, కోశాధికారి గంధమల్ల కుమార్, జాయింట్ సెక్రటరీ పూల చంద్రకుమార్, బాలికల కోచ్ అచ్చిన సురేందర్, మేనేజర్ మంగళగిరి నరేశ్‌ముదిరాజ్, బాలుర కోచ్ ప్రదీప్‌గౌడ్, యాట సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ అయిలయ్యను కలిసిన ట్రిపుల్‌ఆర్ బాధితులు

భువనగిరి కలెక్టరేట్ : రాయగిరి రీజినల్ రింగ్ రోడ్ బాధితులు గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని కలిసి ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని కోరారు. గతంలో కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు నిర్వహించిన రెండు రోజుల దీక్షలో పాల్గొన్నానని, సమస్యపై పూర్తి అవగాహన ఉన్నదని, అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్‌ను కలిసిన వారిలో బొజ్జ శివప్రసాద్, కిరణ్, ముద్దం ఉపేందర్, సుధాకర్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

# నేటి నుంచి జిల్లాస్థాయి క్రీడాపోటీలు

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

భువనగిరి అర్బన్, జనవరి 11 : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, యువజన సంఘాల సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 12 నుంచి 14వ వరకు జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను రాబోవు తరాలకు అందించేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ సంస్కృతి ప్రతిభింబించే విధంగా పోటీలు జరుగుతాయన్నారు. ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలిపారు. కళకారులచే పాటల కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. కబడ్డీ, ఖోఖో, వ్యాసరచన, డ్రాయింగ్, క్యారమ్స్, గిల్లిదండ, పతంగుల పోటీలు, రింగ్‌బాల్, చెస్, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, అందెశంకర్, కో ఆప్షన్ సభ్యుడు రమేశ్, సత్యనారాయణ, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : మల్లాపురంలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటయ్య

## మెడికల్ కళాశాలను మల్లాపురంలోనే ఏర్పాటు చేయాలి

- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య

యాదగిరిగుట్ట, జనవరి 11 : బీఆర్‌ఎస్ హయాంలో మల్లాపురం గ్రామానికి మంజూరైన మెడికల్ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆ గ్రామ సర్పంచ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మల్లాపురంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభం చేయాలని కేసీఆర్ ప్రభుత్వం సంకల్పించిందన్నారు. కాలేజీ నిర్మాణానికి రూ.183 కోట్లు కేటాయిస్తూ పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని, ఈ మేరకు అప్పటి వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ జీఓ నంబర్ 162 విడుదల చేశారని గుర్తు చేశారు. జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలను యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలోనే ఉండాలని భావించి మల్లాపురం గ్రామంలో వైటీడీఏ పరిధిలోని సర్వే నంబర్ 64లో 20 ఏకరాల భూమిని కేటాయించారని తెలిపారు. ఇందుకు సంబంధించిన పరిపాలన అనుమతులను సైతం అప్పటి కలెక్టర్‌కు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మెడికల్ కళాశాలను మార్చాలని భావిస్తున్నదని, కళాశాల ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అయిష్టంగా ఉన్నట్లు వివరించారు. యుద్ధ ప్రాతిపదికన గుట్టలో అద్దెకు భవనాన్ని తీసుకుని ఈ విద్యా సంవత్సరం కళాశాలను ప్రారంభించాలన్నారు. ఈ నెల 20లోపు సర్వే నంబర్ 64లో కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని కోరారు. మెడికల్ కళాశాలను మార్చాలని చూస్తే ఆమరణ నిరాహారదీక్షకైనా సిద్ధనని తెలిపారు. సమావేశంలో వార్డు సభ్యులు జిన్నా బాలయ్య, భాస్కర్, కృష్ణారెడ్డి, గోపి కృష్ణ, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బీరు మల్లయ్య, విద్యార్థి విభాగం నాయకుడు ఒగ్గు మల్లేశ్, నాయకులు రాజు, కర్రె కృష్ణ, వీరస్వామి, కరుణాకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

ఉద్యోగ అవకాశము
ప్రముఖ కంపెనీలో ఫుల్ టైం పార్ట్ టైం జాబ్స్ అవకాశం అర్హత 10th to డిగ్రీ & MBA. B.Tec. హౌస్ వైఫ్స్, ఎంప్లాయిస్ (ఎటువంటి ఫీజ్ లేదు) సంప్ర:6281817942.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

# రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలి
- టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ



ఛలో హైదరాబాద్ పోరుగర్జన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ

మోటకొండూర్, జనవరి 11 : సీఎం రేవంత్‌రెడ్డికి పారిశుధ్య కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ అన్నారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని, పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఫిబ్రవరి 29న చేపట్టిన చలో హైదరాబాద్ పోరుగర్జన కరపత్రాలను గురువారం మోటకొండూర్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక పథకాలతో ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగాల భర్తీపై, పారిశుధ్య కార్మికులపై అనేక మార్లు చర్చించారన్నారు. పారిశుధ్య కార్మికుల్లో ఎక్కువగా దళితులే ఉంటారని, వారు కరోనా కాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా డాక్టర్లు, వైద్య సిబ్బందితో సమానంగా సేవలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వెంటనే పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## 'ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి'

భూదాన్‌పోచంపల్లి, జనవరి 11 : ఎమ్మెల్సీ ఓటు కోసం పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ వీరాభాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ 2020 నవంబర్ లోపు పూర్తి చేసిన వారు ఒరిజినల్ మెమో, ఓటర్ ఐడీ కార్డ్, పాస్ ఫొటో, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, ఈ మెయిల్ వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఫిబ్రవరి 6 ఓటు నమోదు చివరి గడువు అని తెలిపారు.

ఆత్మకూరు(ఎం) : పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ జలకుమారి అన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో డిప్యూటీ తాసీల్దార్ ఎస్‌డీ సఫియుద్దీన్ పాల్గొన్నారు.

## మత్స్యగిరి హుండీ ఆదాయం

వలిగొండ, జనవరి 11 : మండలంలోని వెంకటాపురం పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీలను గురువారం లెక్కించారు. 3 నెలల 14 రోజులకు గానూ రూ.11,84,898 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ మోహన్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ శాఖ భువనగిరి డివిజన్ పరిశీలకురాలు సుమతి, బ్యాంకు సిబ్బంది వీరేందర్‌రెడ్డి, లాల్ నాయక్ పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

చౌటుప్పల్, జనవరి 11: పట్టణంలోని 7వ వార్డు సుందరయ్య కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా పని చేస్తానన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు జక్క జంగారెడ్డి, ముద్దం లింగస్వామి, గుండెబోయిన ఆయిలయ్య, బోడ మల్లేశం, నర్సింహ, యాదిరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి

## ఆరు గ్యారెంటీలను అర్హులందరికీ అందజేయాలి

- అభయ హస్తం డబ్బులు విడుదల చేయాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి

భువనగిరి అర్బన్, జనవరి 11 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులందరికీ అందజేయాలని, అలాగే అభయ హస్తం డబ్బులు వెంటనే విడుదల చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలోని ఐద్వా భవనంలో గురువారం జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభయ హస్తం పథకంలో రూ.600 కోట్లు ఎల్‌ఐసీ సంస్థలో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేసి పొదుపు సభ్యుల ఖాతాలో జమ చేయాలన్నారు. కేరళ తరహాలో ప్రతి రేషన్ షాప్‌లో 14 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలని, అలాగే బెల్ట్ షాపులను ఎత్తేయాలని కోరారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకుంటున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజలు ఒకవైపు పేదరికం, ఆకలి, నిరుద్యోగంతో మగ్గుతుంటే మత రాజకీయాలతో ఎన్నికల్లో గెలువాలని చూస్తున్న బీజేపీని ఓడించాలని మహిళలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనూరాధ మాట్లాడుతూ త్వరలో ఐద్వా సభ్యత్వ నమోదును చేపడుతామని తెలిపారు. సమావేశంలో ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరు నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు అవ్వారి రామేశ్వరి, భక్తుల జయమ్మ, ఐద్వా నాయకురాలు జయమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేయాలి

- తాసీల్దార్‌కు బీఆర్‌ఎస్ నాయకుల వినతి



తాసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 11 : గత ప్రభుత్వంలో మంజూరు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటేనే లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ మేరకు గురువారం తాసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు దాటినా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని ఆలస్యం చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, బర్రె రమేశ్, మాజీ కౌన్సిలర్ తాడెం రాజశేఖర్, నాయకులు నక్కల చిరంజీవియాదవ్, అంజద్‌అలీ, కాజం, నిలిగొండ శివకుమార్, సిరిపంగ సుభాశ్, నాకోటి నగేశ్, సున్నం వెంకటేశ్, ఇస్మాయిల్, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు పెంట నితీశ్, ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, ఇండ్ల శీను, శివకుమార్, అజయ్ పాల్గొన్నారు.



మోటకొండూర్ : దరఖాస్తుల ఆన్‌లైన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతు కె జెండగే

## ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్‌లో పొరపాటు జరుగొద్దు

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

మోటకొండూర్, జనవరి 11 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రకియను పొరపాట్లు లేకుండా చేయాలని కలెక్టర్ హనుమంతు కె జెండగే ఆపరేటర్లకు సూచించారు. గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలో తాసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ ప్రక్రియను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులో పేర్కొన్న వివరాలను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వివరాలను నమోదు చేసేటప్పుడు తప్పులు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ కిషన్, డీటీ సురేశ్ పాల్గొన్నారు.



తుర్కపల్లిలో దరఖాస్తుల డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి

### డాటా ఎంట్రీ పకడ్బందీగా చేపట్టాలి

తుర్కపల్లి : ప్రజా పాలన దరఖాస్తుల డాటా ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలని జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రకియను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఉమాదేవి ఉన్నారు.

# వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయం

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 11 : స్వాతంత్ర్య పోరాయోధుడు వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న 217వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పి.అమరేందర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భుక్యా మాన్యానాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బొంత సుధాకర్, గౌరవాధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, కుల సంఘ నాయకులు గండికోట హరికృష్ణ, సూర శ్రీను, కోడిదెల నరేశ్ పాల్గొన్నారు.

# లింగ వివక్షను రూపుమాపాలి

- ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ



ఆత్మకూరు(ఎం) : ఆడబిడ్డలకు జన్మనిచ్చిన తల్లులను సన్మానిస్తున్న మహిళ సాధికారత బృందం సభ్యులు

యాదగిరిగుట్ట, జనవరి 11 : లింగ వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ ఆలేరు సెక్టార్ సీడీపీఓ చంద్రకళ అన్నారు. గురువారం మండలంలోని వంగపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా మహిళా శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో 'బేటీ బచావో– బేటీ పడావో' నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శశికళ, లక్ష్మి, అగన్‌వాడీ టీచర్లు శోభ, ఉమ, కల్పన, రమాదేవి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో–బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 1నుంచి 10 వరకు ఆడబిడ్డలకు జన్మనిచ్చిన తల్లులను సన్మానించారు. కార్యక్రమంలో మహిళ సాధికారత కోఆర్డినేటర్ హర్ష, సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బహుమతులు ప్రదానం



విజేతలకు బహుమతులను అందిస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు జంగారెడ్డి

వలిగొండ, జనవరి 11 : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఎలిమినేటి జంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఏదుళ్లగూడెం స్టేజీ వద్ద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతలకు గురువారం ఆయన బహుమతులు వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

రాజాపేట, జనవరి 11 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకనందుడి బోధనలపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందజేయనున్నట్లు విశ్రాంత ఎంఈఓ దామోదర్ తెలిపారు.

## వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడిగా యాదేశ్

రాజాపేట, జనవరి 11 : మండలంలోని రఘునాథపురం వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడిగా బల్ల యాదేశ్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా బింగి పాండు రంగం, ఉపాధ్యక్షుడిగా బింగి రాజు, కార్యదర్శిగా బల్ల హరీశ్, కార్యవర్గ సభ్యులుగా హరిబాబు, రాజు, మధు, వేదమూర్తి, యాదగిరి, మధు, విజయ్, రామాంజనేయులును ఎన్నికయ్యారు.

## జెల్ల శంకర్ మృతికి నివాళి

చౌటుప్పల్, జనవరి 11: చౌటుప్పల్ పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమకారుడు జెల్ల శంకర్ గురువారం మృతి చెందారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉద్యమకారులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళుర్పించిన వారిలో ఉప్పు కృష్ణా, కట్టెల లింగస్వామి, బోరెం ప్రకాశ్‌రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, బోయ లింగస్వామి, బోయ రాజు, ఎస్‌కే మున్నా, ఆంజనేయ చారి, సోమ సతీశ్‌రెడ్డి, గరిసే నరేశ్ పాల్గొన్నారు.

## 'వలిగొండలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కేంద్రం ఏర్పాటు చేయాలి'

వలిగొండ, జనవరి 11 : మండల కేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం అధ్వర్యంలో గురువారం తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కార్యదర్శి వర్గ సభ్యుడు చీరిక శ్రీశైలంరెడ్డి మాట్లాడుతూలో ఓల్టేజీ సమస్యలతో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే రిపేర్ కోసం రామన్నపేట, భువనగిరికి తరలించాల్సి వస్తున్నదని, రిపేర్ చేయించుకుని తీసుకొచ్చేసరికి పొలాలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినప్పుడల్లా రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదని, రైతుల సమస్యలు తీర్చడం కోసం వలిగొండ సబ్‌స్టేషన్ ఆవరణలో రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెర్గు వెంకటేశం, ఈర్లపల్లి ముత్యాలు, కూర శ్రీనివాస్, కొండె కిష్టయ్య, గర్దాసు నర్సింహా, మంగ బాలయ్య పాల్గొన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

ఆత్మకూరు(ఎం), జనవరి 11 : అయోధ్య రాముడి అక్షింతలను గురువారం మండలంలోని కోరటికల్‌లో ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉదయ్‌కుమార్, సురేశ్, నర్సయ్య, రాఘవులు, నవీన్, యాదగిరి పాల్గొన్నారు.

## కేజీబీవీకి సామగ్రి అందజేత



సౌండ్‌బాక్స్, బెంచీలను బహుకరిస్తున్న లయన్స్ క్లబ్ మాజీ గౌవర్నర్ రంగయ్య

తుర్కపల్లి, జనవరి 11 : మండలంలోని రాంపూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రంగయ్య గురువారం రూ.91 వేల విలువ గల సౌండ్‌బాక్స్, ఆట వస్తువులు, సిమెంట్ బెంచీలు, ప్లాస్టిక్ చైర్స్, అల్మారాలను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ చైర్మన్ ఎంపల్లి బుచ్చిరెడ్డి, డాక్టర్ పద్మజ, నరేశ్, అనిత, నిమ్మయ్య, జ్ఞాన ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

భువనగిరి కలెక్టరేట్, జనవరి 11 : నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని నిందితుడిని అరెస్ట్ చేసినట్లు రూరల్ పోలీసులు గురువారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ మండలం టేకులసోమారం గ్రామానికి చెందిన కోడితల వెంకటేశ్వర్లు తక్కువ ధరకు పీడీఎస్ బియ్యం కొని కిరాణా షాప్‌లో అమ్మడానికి తరలిస్తుండగా గౌస్‌నగర్ రైతు వేదిక సమీపంలో ఎస్‌ఓటీ సిబ్బంది పట్టుకున్నారు. 13.45 క్వింటాల బియ్యం, వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు భువనగిరి రూరల్ ఎస్‌ఐ పి. శివనాగప్రసాద్ తెలిపారు.



## గ్యాస్ బండ భారమై..

సంక్రాంతి పండుగ సందర్భంగా పిండి వంటలు తయారు చేయడానికి గ్రామీణ మహిళలు కట్టెల పొయ్యిని ఆశ్రయిస్తున్నారు. పెరిగిన గ్యాస్ ధరలను తాము భరించలేమని రాజాపేట మండలంలోని పాముకుంటలో చెట్టు, పుట్ట తిరిగి కట్టెలు సేకరించుకుని మహిళలు నెత్తిన పెట్టుకుని వస్తుండగా నమస్తే తెలంగాణ క్లిక్‌మనిపించింది.
– రాజాపేట, జనవరి 11